Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 199 సోమవారం 10-06-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణం..

ఢిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రా.7.15కి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధానిగా మోదీతో ప్రమాణం చేయించారు. అంతేకాకుండా కేంద్ర మంత్రులతో కూడా ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన ప్రమాణస్వీకార వేడుకకు అతిరథ మహారథులు తరలివచ్చారు.: ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రా.7.15కి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధానిగా మోదీతో ప్రమాణం చేయించారు. అంతేకాకుండా కేంద్ర మంత్రులతో కూడా ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన ప్రమాణస్వీకార వేడుకకు అతిరథ మహారథులు తరలివచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా.. ఎన్డీఏ మిత్రపక్షాలు హాజరయ్యాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార వేడుక జరిగింది. మోదీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు.





పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, మారిషస్ ప్రధానులు, అధ్యక్షులు సైతం హాజరయ్యారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు , సీషెల్స్ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ అఫీఫ్ హాజరయ్యారు. అలాగే మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జుగ్నాథ్, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గేలు కూడా మోదీ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు.వేర్వేరు దేశాల ప్రధానులు, అధ్యక్షులు మోదీ ప్రమాణస్వీకారానికి హాజరవ్వడంతో దేశ రాజధానిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌కు రక్షణగా ఐదు కంపెనీల పారా మిలటరీ బలగాలను మోహరించారు. అలాగే ఎన్ఎస్‌జి కమాండోలు, డ్రోన్‌లు, స్నిపర్‌లు కూడా మెగా ఈవెంట్‌కి సెక్యూరిటీగా ఉన్నాయి. కర్తవ్య పథ్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలతో వేర్వేరు ప్రాంతాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రతీ దేశాధినేతకు సంబంధించిన ప్రోటోకాల్ అవసరాలకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రముఖులు బస చేసే హోటళ్లలో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు.కేబినెట్లో రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, గడ్కరీ, నడ్డా, శివరాజ్ సింగ్, జైశంకర్, నిర్మలకేంద్రమంత్రిగా ప్రమాణం చేసిన త్రిస్సూర్ నుంచి గెలిచిన సురేశ్ గోపిమహిళా కోటాలో అన్నపూర్ణాదేవి, శోభాకరంద్లాజే, అనుప్రియా పటేల్‌లకు చోటునరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేశారు. ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మోదీతో సహా 72 మంది ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ, ఏపీ నుంచి ఒకరు బీజేపీ, ఇద్దరు టీడీపీ ఎంపీలకు కేబినెట్లో చోటు దక్కింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. అనంతరం కొత్త మంత్రిమండలితో రాష్ట్రపతి గ్రూప్ ఫొటో దిగారు.తెలుగు రాష్ట్రాల నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్, శ్రీనివాస వర్మలు హిందీలో ప్రమాణం చేశారు. టీడీపీ ఎంపీలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. త్రిస్సూర్ బీజేపీ ఎంపీ సురేశ్ గోపి, జయంత్ చౌదరి, మురుగన్ ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. మోదీతో సహా మెజార్టీ సభ్యులు హిందీలో ప్రమాణం చేశారు. తాజా క్యాబినెట్ లో మిత్ర పక్షాలకు 11 బెర్తులను కేటాయించారు.

**మంత్రులుగా ప్రమాణం చేసిన 72 మంది వీరే...**

మొదట మోదీ ప్రమాణం చేశారు. ఆ తర్వాత రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, హెచ్‌డీ కుమారస్వామి, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, జితిన్ రామ్ మాంఝీ, రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), శరబానంద సోనోవాల్, వీరేంద్ర కుమార్, కింజారపు రామ్మోహన్ నాయుడు, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరం, గిరిరాజ్ సింగ్, అశ్విని వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్ర సింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్ పూరి, మన్సుక్ మాండవీయ, కిషన్ రెడ్డి, చిరాగ్ పాశ్వాన్, సీఆర్ పాటిల్, ఇంద్రజిత్ సింగ్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘవాల్, ప్రతాప్ రావ్ జాదవ్, జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ నాయక్, పంకజ్ చౌదరి, కిషన్ పాల్, రాందాస్ అథవాలే, రామ్‌నాథ్ ఠాకూర్, నిత్యానంద రాయ్, అనుప్రియా పటేల్, వి.సోమన్న, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ భగేల్, శోభా కరంద్లాజే, కీర్తివర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, డాక్టర్ ఎల్ మురుగన్, అజయ్ టంటా, బండి సంజయ్ కుమార్, కమలేశ్ పాశ్వాన్, భగీరథ్ చౌదరి, సతీశ్ చంద్ర దుబే, సంజయ్ సేథ్, రవ్ నీత్ సింగ్, దుర్గాదాస్ ఉయికే, రక్షా నిఖిల్ ఖడ్సే, సుఖాంత్ మజుందార్, సావిత్రీ ఠాకూర్, తోకన్ సాహు, రాజ్ భూషణ్ చౌదరి, భూపతిరాజు శ్రీనివాస వర్మ, హర్ష్ మల్హోత్రా, నిముబెన్ బంభానియా, మురళీధర్ మొహోల్, జార్జ్ కురియన్, పబిత్ర మార్గరెటా ఉన్నారు.

# ముగిసిన అక్షర యోధుడు
# రామోజీరావు అంత్యక్రియలు



**అధికార లాంచనాలతో అంత్యక్రియలు**

**రామోజీ ఫిల్మ్ సిటి స్మృతి వనంతో దీర్ఘనిద్ర**

**కన్నీటితో కడసారి వీడ్కోలు పలికిన అభిమాన గణం**

**హాజరైన చంద్రబాబు, కిషన్న రెడ్డి, తెలంగాణ మంత్రులు**

**ఇత రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు**



**కామోజీరావు పాడె మోసిన చంద్రబాబు**

హైదరాబాద్: అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు బౌతిక కాయానికి నేడు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తిచేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు.రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల

మిగతా 2లో

# రెండో సారి కిషన్ రెడ్డికి మోదీ కేబినెట్ లో చోటు..



హైదరాబాద్: తెలంగాణ లోని. సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన కిషన్ రెడ్డి రెండో సారి మోదీ కెబినెట్ లో చోటు దక్కింది. ఇవాళ సాయంత్రం మోడీతో కలిసి ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పోటీ చేసిన కిషన్ రెడ్డి మరోసారి విజయం సాధించారు. గతంలోనూ ఇదే స్థానంలో గెలిచారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా కొనసాగుతున్నారు.

**కిషన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం..**

కిషన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో జన్మించారు. టూల్ డిజైనింగ్‌లో డిప్లొమా. 1977లో జనతా పార్టీలో చేరారు. అంతకుముందు సంఘ్ కార్యకర్త. 1980లో రంగారెడ్డి జిల్లా బీజేపీ యువమోర్చా కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారిగా, 2004లో భారతీయ జనతా యువమోర్చా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.బీజేపీలో కీలక నేతగా ఎదిగిన కిషన్ రెడ్డి తొలిసారి హిమాయత్ నగర్ శాసనసభ నుంచి పోటీ చేసి గెలుపొందారు. హైదరాబాద్ నగరంలో సీటు. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా 2009లో అంబర్ పేట నుంచి పోటీ చేశారు. 2009 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2014లో మరో అవకాశం వచ్చింది. 2014 ఎన్నికల్లో అంబర్ పేట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి మళ్లీ గెలుపొందారు. 2016 నుంచి 2018 వరకు అసెంబ్లీలో బీజేపీ శాసనసభాపక్ష నేతగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో అంబర్ పేట నుంచి పోటీ చేసిన కిషన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఇందులో గెలవడమే కాకుండా కేంద్రంలో మంత్రి పదవి కూడా దక్కింది. ఇటీవలి వరకు, అతను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి

మిగతా 2లో

# బండి సంజయ్... ఆర్ ఎస్ ఎస్ సేవకుడి నుంచి
# కేంద్ర మంత్రి వరకు



హైదరాబాద్: ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంబించిన బండి సంజయ్ ఆ తర్వాత బిజెపిలో అంచలంచెలా ఎదిగారు.. పార్టీకి వీర విదేయుడుగా ఉన్న సంజయ్ ప్రధాని మోదీ 3.0 కెబినెట్ లో తొలిసారి కేంద్ర మంత్రి పదవి పొందారు.. 2019 ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలిచి సంచలనం సృష్టించారు. బీఆర్ఎస్ కంచుకోటగా భావించే ఈ స్థానంలో ఆ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ విజయం సాధించారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన బండి సంజయ్ ఓడిపోయారు. 2019లో తొలిసారి ఎంపీగా గెలిచిన సంజయ్ 2024 ఎన్నికల్లో మళ్లీ అదే స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసి కమలాకర్ చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ తన సత్తా చాటింది. కేంద్ర కేబినెట్ లో బండి సంజయ్ కి చోటు దక్కడంతో కుటుంబ సభ్యుల సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కోసం బండి సంజయ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈరోజు ఇంత ఉన్నత స్థాయికి రావడం మాకు చాలా గర్వకారణంగా ఉందని బండి సంజయ్ తల్లి శకుంతల పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో చాలా తక్కువగా గడిపేవారని తెలిపారు. ప్రజా సమస్యల పై ఎన్నో సార్లు జైల్ కు వెళ్లారని గుర్తు చేసుకున్నారు.

పుట్టిన తేదీ : 11-7-1971

తండ్రి : కీ.శే. బండి నర్సయ్య

తల్లి : శకుంతల.

అక్క :శైలజ

అన్నలు : బండి శ్రవణ్ కుమార్, బండి సంపత్ కుమార్

భార్య: బండి అపర్ణ, ఎస్.బి.ఐ. ఉద్యోగిని

పిల్లలు: సాయి భగీరత్, సాయి సుముఖ్

కులము: (బి.సి-'డిస)- మున్నూరుకాపు

ప్రస్తుత బాధ్యతలు : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి.

రాజకీయ ప్రస్థానం..

బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవకుడిగా..

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ లో పట్టణ కన్వీనర్,పట్టణ ఉపాధ్యక్షునిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా..

# పైరవీలు చేసి పొందిన పెన్షన్ లు రద్దు చేస్తాం - మంత్రి పొంగులేటి



హైదరాబాద్: గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో నేడు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం, ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి అన్నారు.

# అమిత్ షా నుంచి ఫోన్... ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి...?

**అసోం సీఎంను కలవాలని ఈటలకు**

**అమిత్ షా సూచన**



హైదరాబాద్:తెలంగాణ బీజేపీ నేత, మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానం నుంచి గెలిచిన ఈటల రాజేందర్ రేపు పార్టీ అగ్రనేత అమిత్ షాను కలవనున్నారు. కేంద్ర క్యాబినెట్లో చోటు కోసం తెలంగాణ నుంచి దాదాపు అందరు ఎంపీలు ఆశలు పెట్టుకున్నారు. అయితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మోదీ క్యాబినెట్ లో చోటు దక్కింది. దీంతో ఈటల రాజేందర్ ఒకింత అసంతృప్తి చెందారని వార్తలు వస్తున్నాయి.

# ముగిసిన అక్షర యోధుడు రామోజీరావు అంత్యక్రియలు





మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

**హాజరైన సినీ రాజకీయ ప్రముఖులు.**

అంత్యక్రియల్లోటిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు భాజపా ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. ఏపీ నుంచి కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామకృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

**పాడె మోసిన చంద్రబాబు**

అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతి వనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. ఈ సందర్భంగా ఆయన విషాద వదనంతో కనిపించారు..ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తెల్లవారుజామున రామోజీ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. ఈ ఉదయం జరిగిన రామోజీ అంత్యక్రియల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన నారా లోకేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, జూపల్లి కృష్ణారావు, అరికెపూడి గాంధీ, వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు. అంత్యక్రియలకు హాజరైన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు.. రామోజీరావు పాడె మోశారు.

## బండి సంజయ్... ఆర్ ఎస్ ఎస్ సేవకుడి నుంచి కేంద్ర మంత్రి వరకు

ది కరీంనగర్ కో-ఓపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో రెండు పర్యాయాలు (1994-1999బీ 1999-2003) డైరెక్టర్ గా..

బిజెపి జాతీయ కార్యాలయం,ఢిల్లీ లో ఎన్నికల ప్రచార ఇంచార్జ్ గాభారతీయ జనతా యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ అధ్యక్షునిగా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా, జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తూ కేరళ, తమిళనాడు ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర అధికార ప్రతినిధ గా కూడా పని చేశారు.

ఎల్.కె అద్వానీ చేపట్టిన సురాజ్ రథ యాత్రలో వెహికల్ ఇంచార్జి గాకరీంనగర్ నగర పాలక సంస్థ గా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా 48వ డివిజన్ నుండి బిజెపి కార్పొరేటర్ గా ఎన్నిక, అదే డివిజన్ నుంచి హ్యాట్రిక్ విజయం సాధించారు.

వరుసుగా రెండు పర్యాయాలు కరీంనగర్ నగర బిజెపి అధ్యక్షునిగా. 2014 సాధారణ ఎన్నికల్లో కరీంనగర్ శాసనసభ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి,52,000 వేల పై చిలుకు ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిల్చున్నాడు.2019 ఎన్నికల్లో తిరిగి బిజెపి తరుపున కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి 66009 ఓట్లను సంపాదించి రెండవ స్థానంలో ఉండగా, రాష్ట్రంలో పోటీ చేసిన బిజెపి అభ్యర్థుల్లో ప్రథమ స్థానం లో నిల్చున్నారు.

2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీచేసి, టీఆరెస్ కంచుకోటను బద్దలు కొట్టి 96 వేల పైచిలుకు ఓట్లతో ఘనవిజయం సాధించారు.

2019 ఓబీసీ వెల్ఫేర్ పార్లమెంట్ కమిటీ మెంబెర్ గా నియామకం, 2019 అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ మెంబెర్ గా నియామకం,2019 టొబాకో బోర్డు మెంబెర్ గా నియామకం, 2019 మైనారిటీ అఫైర్స్ స్టేట్ లెవెల్ కమిటీ మెంబెర్ గా నియామకం,2020 ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు మెంబెర్ గా నియామకం,2020 బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం. 2023జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియామకం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 89000 ఓట్లు సాధించారు.

2024 జాతీయ కిసాన్ మోర్చ ఇంఛార్జి గా నియామకం.

2024 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ ఎంపీగా 2 లక్షల 25 వేలకుపైగాట ఓట్ల మెజారిటీతో గెలుపు.

**ఈస్థాయికి వస్తానని నేను అస్సలు ఊహించలేదు: బండి సంజయ్**

తాను ఈస్థాయికి వస్తానని అస్సలు ఊహించలేదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. ఆయనకు మోదీ క్యాబినెట్లో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో ఆదివారం మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించిన మోదీకి, బీజేపీ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములం అవుతామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు... ఆ తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను గెలిపించిన కరీంనగర్ ప్రజలు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెండో సారి కిషన్ రెడ్డికి మోదీ కేబినెట్ లో చోటు..

శాఖ మంత్రిగా కూడా పనిచేశారు.

**బయోడేటా..**

గంగాపురం కిషన్ రెడ్డి

జననం : 15 జూన్ 1964

స్వగ్రామం : రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్

తండ్రి : జి.స్వామిరెడ్డి

తల్లి : ఆండాలమ్మ

భార్య : కావ్యారెడ్డి

పిల్లలు : ఒక కుమార్తె, ఒక కుమారుడు

పదవులు

2004 నుంచి 2009 వరకు హిమాయత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, అసెంబ్లీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ గా పనిచేశారు

2009లో అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కిషన్ రెడ్డి పోటీ చేశారు.

2014 వరకు అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, శాసనసభలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా

2019లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు.

సహాయ మంత్రి..

2019 మే 30న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2021 వరకు సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు.

కేంద్రమంత్రి..

గత ప్రభుత్వ హయంలో పర్యాటక శాఖ , సాంస్కృతిక శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రస్తుతం

సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలుపు

పార్టీ పదవులు

1982 నుండి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ యువమోర్చా రాష్ట్ర కోశాధికారిగా ..

1983 నుండి 1984 వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, భారతీయ జనతా యువ మోర్చా, ఆంధ్రప్రదేశ్

1986 నుండి 1990 వరకు భారతీయ జనతా యువమోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా.. .

1990 నుండి 1992 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా మరియు దక్షిణ భారతదేశ ఇంచార్జిగా %ౌ

%1992 నుండి 1994 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడిగా %ౌ

%1994 నుంచి 2001 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా

%2001 నుండి 2002 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా2002 నుంచి 2004 వరకు బీజేవైఎం జాతీయ అధ్యక్షుడిగా 2004 నుంచి 2005 వరకు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్ గా, అధికార ప్రతినిధిగా

ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా

**సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవి... బీజేపీలోనే సాధ్యం: కిషన్ రెడ్డి**

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామన్న కిషన్ రెడ్డిసాధారణ కార్యకర్తలకు కూడా కేంద్రమంత్రి పదవులు రావడం కేవలం బీజేపీలోనే సాధ్యమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలు మండుటెండలను కూడా లెక్క చేయకుండా పార్టీ గెలుపు కోసం... అభ్యర్థుల గెలుపు కోసం పని చేశారన్నారు.లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓటు బ్యాంకు పెరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్రమంత్రులు అయిన తాను, బండి సంజయ్, శ్రీనివాసవర్మ మొదటి నుంచి పార్టీ కోసం పని చేశామని... సిద్ధాంతమే ఊపిరిగా బతికామన్నారు. సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవులు రావడం గర్వంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.పార్టీ తనకు మంచి అవకాశమిచ్చిందని శ్రీనివాస వర్మ అన్నారు. తన గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు పని చేశారని గుర్తు చేసుకున్నారు. తన విజయం కోసం పాటుపడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రిగా ఎలా పని చేయాలో మోదీ చెప్పారని తెలిపారు. తాను ఈస్థాయికి చేరుకోవడానికి కార్యకర్తలు కారణమన్నారు.

## దక్షిణాదికి రెడ్ అలర్ట్

### భారీ వర్షాలుంటాయన్న ఐఎండీ



దక్షిణ భారతదేశం వాతావరణంపై ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇప్పటికే నైరుతి రుతు పవనాలు దక్షిణాదిన విస్తరించడంతో రానున్న నాలుగైదు రోజుల్లో కోస్తాంధ్ర, ఉత్తర కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణాదిన వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాగల నాలుగైదు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, మహారాష్ట్ర, తెలంగాణ, కోస్తాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ అంచనా వేస్తోంది. వాయువ్య మధ్యప్రదేశ్, బీహార్ ప్రాంతాల్లో తుపాను ఏర్పడే అవకాశాలున్నాయి. ఫలితంగా బీహార్, జార[illegible]ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడనున్నాయి. జూన్ 12 తరువాత బీహార్, జారండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన ఉంది.


ఏపీ, తెలంగాణకు అలర్ట్..

రానున్న ఐదు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడవచ్చు. జూన్ 8 నుంచి 11 వరకూ కేరళలో , 8, 9 తేదీల్లో కర్నాటకలో 10వ తేదీన తెలంగాణలో అతి భారీ వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా రానున్న 4-5 రోజుల్లో కోస్తాంధ్ర, ఉత్తర కర్నాటక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక పొంచి ఉంది.

తెలంగాణలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి నిజామాబాద్ వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. మరో రెండు మూడు రోజుల్లో రాష్ట్రమంతా.. ఆ వివరాలు ఇలా..

తెలంగాణలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి నిజామాబాద్ వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. మరో రెండు మూడు రోజుల్లో రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని హైదారబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని వాతావరణశాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు భారీ వర్షసూచన చేసింది. దక్షిణ ఈశాన్య, మధ్య తెలంగాణ జిల్లాలకు తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. హైదరాబాద్‌కి ఉరుములు, మెరుపులతో పాటు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణశాఖ అధికారులు. మరోవైపు రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారింది. మేఘాలు కమ్ముకొని.. పలు చోట్ల వాన కురిసింది. మియాపూర్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, చార్మినార్, కోఠి, పంజాగుట్ట, ఖైరతాబాద్, బాలానగర్ బేగంపేట, సికింద్రాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.రోడ్లన్ని జలమయం అయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్‌కి భారీ వర్ష సూచన చేయడంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. రోడ్లపై నిలిచిపోయిన వరద నీటిని క్లీయర్ చేస్తున్నారు జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ సిబ్బంది. డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఆర్ఎఫ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## గట్టిగా దగ్గాడు పేలిపోయిన పేగులు



న్యూయార్క్: ఓ వ్యక్తి గట్టిగా దగ్గడంతో ఆయన పేగులు పేలిపోయిన సంఘటన అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగింది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ%. అమెరికాకు చెందిన 63 ఏళ్ల వృద్ధుడు బ్రేక్ ఫాస్ట్ చేస్తుండగా గట్టిగా దగ్గాడు. దీంతో పేగులు బయటకు వచ్చాయి. తీవ్రమైన నొప్పి బాధపడుతుండడంతో వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. ఐఎస్‌యూలో అతడిని చేర్పించి చికిత్స అందించారు. ఆపరేషన్ చేసిన తరువాత అతడు కోలుకున్నట్టు సమాచారం. మెడికల్ లాంగ్వేజ్‌లో దీనిని డిస్ ఎంబౌల్మెంట్ అంటారని వైద్యులు తెలిపారు. అబ్ డామినల్, పెల్విక్ ఆపరేషన్లు జరిగిన తరువాత గాయం మానకపోతే ఇలాంటివి జరుగుతాయని వైద్యులు వెల్లడించారు. వంది మందిలో ముగ్గురి ఇలా జరిగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. దీర్ఘకాలికంగా వేదిస్తే మాత్రం చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు పేర్కొన్నారు.

## రూ.500 బోనస్‌పై కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి: హరీశ్ రావు

**: రూ.500 బోనస్‌పై కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి: హరీశ్ రావు**

**సన్నరకం వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదన్న హరీశ్ రావు**

**అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తామన్న బీఆర్ఎస్ నేత**

**ఆయల్ ఫామ్ పంట లాభదాయకమన్న మాజీ మంత్రి**



వరి ధాన్యానికి బోనస్‌పై కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి... ఇప్పుడు సన్నరకం వడ్లకే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. రైతులను దగా చేయవద్దని కోరారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తామన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కేనపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ మొట్ట మొదటి క్రాప్ కటింగ్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంటపై చాలామంది రైతుల్లో అనుమానాలు ఉండేవన్నారు. ఖమ్మం సహా ఏపీలోని పలు ప్రాంతాల్లో ఈ పంట ద్వారా రైతులు ఎన్నో లాభాలు పొందుతున్నారన్నారు. మన రాష్ట్రంలోనూ చాలామంది రైతులు ఈ పంటను పండిస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, రైతుల ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. స్థిర ఆదాయాన్ని ఇస్తుందన్నారు. ఎకరాకు లక్షా 20వేల వరకు ఆదాయం వస్తుందన్నారు. అందుకే కేసీఆర్ హయాంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు కోసం ప్రోత్సాహం అందించినట్లు చెప్పారు. పంటకు డ్రిప్‌తో పాటు ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ అందించామన్నారు.ఆయిల్ పామ్ విషయంలో దళారి వ్యవస్థ లేదని, ధర రాదనే బాధ ఉండదన్నారు. ఆయిల్ ఫెడ్ ద్వారా నేరుగా ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. రూ.300 కోట్లతో 120 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో మన రాష్ట్రంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోందని.... దేశంలోనే అతిపెద్ద ప్యాక్టరీ మనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఫ్యాక్టరీ వచ్చే ఏప్రిల్ నాటికి ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని చెప్పారు. ఆయిల్ పామ్ పంటకు రైతులు ముందుకు రావాలని... మంచి ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం వచ్చినట్లు రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు.కొత్త ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించాలని కోరారు. అంతర్ పంటగా వేసే కోకో ధర కూడా బాగా పెరిగిందన్నారు. సిద్దిపేట రైతులకు కోకో కొనుగోలు చేసే కేంద్రాన్ని తీసుకువచ్చేలా చాక్లెట్ కంపెనీని కోరినట్లు చెప్పారు. అంతర్ పంటలకు అవసరమైన మెలకువలు, సహకారం ఆ కంపెనీ అందిస్తుందన్నారు. ఎంతో కష్టపడి కాళేశ్వరం ద్వారా నీటిని తెచ్చుకున్నామని, కరెంట్ ఇచ్చామని... రైతులకు మేలు జరగాలన్నదే తమ కోరిక అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. షరతుల్లేకుండా ఎకరాకు రూ.7500 ఇవ్వాలన్నారు. ప్రసంగాలలో, మేనిఫెస్టోలో పంట కాలానికి ముందే ప్రతి ఎకరాకు ఇస్తామని చెప్పి... ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పిండిప్రోలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ మంజూరు చేస్తా

### -రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్9:** పిండి ప్రోలు గ్రామంలో జూనియర్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల లేకపోవడంతో తిరుమలాయపాలెం మండలం కాకరవాయి జూపేడ సోలిపురం పైనంపల్లి సుబ్లేడు సుదూర ప్రాంతాల నుండి డిగ్రీ కాలేజీ అందుబాటులో లేనందున ఖమ్మం వెళుతున్నారని పిండిప్రోలు లో ఒక ప్రభుత్వ కళా జూనియర్ కళాశాల ప్రైవేట్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికుడు ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి అదే సభలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి పిండిప్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని దీనికోసం సర్వే చేయించి తప్పకుండా కళాశాల మంజూరు చేస్తానని మంత్రి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అదే విధంగా లైబ్రరీ ఏర్పాటు త్వరలోనే నెరవేరుతుందని ఆయన ప్రజల అర్షద్వానాల మధ్య తెలిపారు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అర్హులైన పేదలకు మంజూరు చేస్తానని తెలిపారు గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణం వచ్చే సంవత్సరం పూర్తి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ నాగేష్ తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్ రావు మెట్టు రవి గోపోజి రఘు కే విజయరావు షేక్ జానీ షేక్ సలీం జైల లాలు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి వారి జూమ్ కాన్ఫరెన్స్

### -ఆటల పోటీలు సాంస్కృతికకు ప్రాధాన్యం

### -శ్రీ అహోబిల, మరియు దేవనాథ జీయర్ ల పిలుపు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు), జూన్ 9:**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో సదరన్ ఇండియా తెలంగాణ అన్ని జిల్లాల శాఖల సమన్వయకర్తల జూమ్ ఆన్లైన్ కాన్ఫరెన్స్లో సెంట్రల్ కమిటీ హైదరబాధ్ వారి సౌజన్యంతో శ్రీ అహోబిల జియరు, శ్రీ దేవనాథ జీయర్ వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మనాభరావు భాస్కర్ శ్రీకాంత్ తదితరుల పర్యవేక్షణలో అన్ని జిల్లాల డివిజన్ శాఖలు యువ వికాస్ సంస్కార్ వికాస్ వివాగాధిపతులతో జూ మీటింగ్ ఘనంగా జరిగినది. ప్రతి సమన్వయకర్త కోఆర్డినేటర్లు స్పందించి సూచనలు సలహాలు సమర్పించారు, గతంలో చేసిన కార్యక్రమాలు వివరించారు.

ఈ సందర్భంగా శ్రీ అహోబిల జీయర్ మాట్లాడుతూ... యువ వికాస్ నుండి యువత కొత్తవాళు పరిచయం కావాలని మిమి పరిధిలో అభివృద్ధి మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.అనంతరం శ్రీ దేవనాథ జీయర్ మాట్లాడుతూ..ఆట పోటీలతో సాంస్కృతిక కార్యక్రమాలతో పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టి ముఖ్యంగా విద్యార్థులు డిగ్రీ పీజీ స్థాయి గుర్తించి పోటీలు నిర్వహించి ఆధ్యాత్మిక అవగాహన ఏర్పరచాలని చెప్పారు.సెంట్రల్ కమిటీ వారు ఒక ప్రణాళిక రోడ్డు మ్యాప్ అన్ని జిల్లాలకు పంపాలని అక్కడి ఉన్న వారు నాయకులను గుర్తించి సమన్వయపరుస్తూ అక్కడి వనరులను సద్వినియోగం చేసుకొని కబడ్డీ వాలీబాల్ కోకో సెటిల్, ఆరోగ్య సదస్సు మానసిక వికాస సదస్సు నిర్వహించి వారికి ప్రోత్సాహ బహుమతులు వికాస తరంగిణి జ్ఞాపిక సర్టిఫికెట్ ఇచ్చేట్టుగా సమన్వయకర్తలు కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.నర్సంపేట వికాస తరంగిణి బాధ్యులు, కృష్ణారావు, రంగనాథ స్వామి,ఎర్రబెల్లి రాజశేఖర్,కోట శ్రీనివాస్,యతిపతి శ్రీధర్ తదితరులు పాల్గొని యువ వికాస్ సంస్కార్ వికాస్ ఆటల పోటీలు నిర్వహిస్తామని గతంలో చెట్లు నాటడం,పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం శ్రీ రామానుజుల వారి 1007 వా ఉత్సవాన్ని వాడవాడలా మహిళా వికాస సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని నర్సంపేటలో ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు స్కూల్ పరిధిలో నిర్వహిస్తామని రంగనాథ స్వామి చీఫ్ కోఆర్డినేటర్ తెలిపారు చివరగా ఆన్లైన్ జూమ్ కాన్ఫరెన్స్ శ్రీ దేవనాథ జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో కార్యక్రమము సుమారు నాలుగు గంటలు పాటు పరిపూర్ణమైంది, ఇందులో తెలంగాణ అన్ని జిల్లాల సమన్వయకర్తలు దాదాపు ఎక్కువ మంది వారి వారి సలహాలు సూచనలు ఇచ్చారు.

## స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్ సహా మోదీ 3.0లో చోటు దక్కని 20 మంది మంత్రులు

నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నరేంద్ర మోదీ కొత్త కేబినెట్ గురించి దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. ఈసారి మోదీ 3.0 ప్రభుత్వంలో ఏయే ముఖాలు చేరుతాయోనని సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం మోదీతో పాటు 65 మంది నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి ఆదివారం (జూన్ 9) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నరేంద్ర మోదీ కొత్త కేబినెట్ గురించి దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. ఈసారి మోదీ 3.0 ప్రభుత్వంలో ఏయే ముఖాలు చేరుతాయోనని సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం మోదీతో పాటు 65 మంది నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. ఈసారి బీజేపీకి మెజారిటీ రాకపోవడంతో ఎన్డీయే మిత్రపక్షాల బలంతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే మిత్రపక్షాలకు కూడా కేబినెట్లో స్థానం కల్పిస్తున్నారు. స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, రాజీవ్ చంద్రశేఖర్ వంటి నేతల పేర్లు ఈసారి కేబినెట్ కల్పిండానికి కారణం ఇదే. ఇలాంటి పరిస్థితుల్లో మోదీ కేబినెట్లో చోటు దక్కని నేతల గురించి తెలుసుకుందాం.మోదీ ప్రభుత్వం రెండో పర్యాయం హయాంలో స్మృతి ఇరానీ నుంచి రాజీవ్ చంద్రశేఖర్ వంటి నేతలకు ముఖ్యమైన మంత్రిత్వ శాఖల బాధ్యతలు అప్పగించారు. అలాగే అనురాగ్ ఠాకూర్ క్రీడా మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. అయితే, ఇప్పుడు మొత్తం 20 మంది నాయకులు మోదీ 3.0లోకి ప్రవేశించడం లేదు. ఎందుకంటే ప్రధాని నివాసంలో కాబోయే మంత్రుల సమావేశం జరిగింది. అందులో ఈ నాయకులు కనిపించకపోవడం విశేషం. దీన్ని బట్టి వారు ఈసారి మోదీ కేబినెట్లోకి వెళ్లరని తేలిపోయింది.మంత్రివర్గంలోకి రాని నేతలు. ఇందులో స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, రాజీవ్ చంద్రశేఖర్, అజయ్ మిశ్రా టెనీ, జనరల్ వీకే సింగ్, అశ్విని చౌబే, నారాయణ్ రాణే పేర్లు ఉన్నాయి. అదే విధంగా, అజయ్ భట్, సాధ్వి నిరంజన్ జ్యోతి, మీనాక్షి లేఖి, రాజ్‌కుమార్ రంజన్ సింగ్, ఆర్కె సింగ్, అర్జున్ ముండా, నిషిత్ ప్రమాణిక్, సుభాష్ సర్కార్, జాన్ బార్లా, భారతీ పన్వార్, రావుసాహెబ్ దాన్వే, కపిల్ పాటిల్, నారాయణ్ రాణే, భగవత్ కరద్ కూడా ఉన్నారు. వీరందరికి కొత్త మంత్రివర్గంలో చోటు దొరకలేదని తెలుస్తోంది.కేబినెట్లో చేరని కొందరు నేతలకు టిక్కెట్లు కట్ కాగా, మరికొందరు ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే, ఎన్నికల్లో ఓటమి చవిచూసిన వారిలో కొందరు నాయకులు ఉండగా, మరి కొందరికి బీజేపీ ఈసారి లోక్‌సభ టిక్కెట్ కూడా ఇవ్వలేదు. దీంతో పాటు టిక్కెట్లు పొంది ఎన్నికల్లో గెలిచిన కొందరు నేతలు కూడా మంత్రివర్గానికి దూరంగా ఉన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలి

### -ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ డిమాండ్

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్9:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల్లో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు25 శాతం రిజర్వేషన్ కల్పించి ఫ్రీ ఎడ్యుకేషన్ అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జర్నలిస్టు సమక్షంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ....తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలను ఇప్పటివరకు ప్రభుత్వాలు ఎన్ని మారినా కలం కార్మికుల జీవితాలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ గా చెప్పుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టుల, కుటుంబాలకు ప్రభుత్వాలు ఇప్పటివరకు చేయూతనం దించకపోవడం బాధాకరమన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులుగా వివిధ పత్రికల్లో వివిధ ఛానల్లో పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు నూతన ప్రభుత్వం అయినా జర్నలిస్టుల కుటుంబాల స్థితిగతులను గుర్తించి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని,అదేవిధంగా నిరంతరం వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న వారిని గుర్తించి అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం సకాలంలో అందించాలని వారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో



పెట్టుకొని,జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని అదేవిధంగా వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదువుకునే విధంగా అవకాశం కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీఈవోలకు విద్యాశాఖ నుండి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్, తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు వార్త ప్రభ తెలుగు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా స్టాపర్ పంతం సురేందర్,వెల్తూరి పూర్ణ రామచందర్,రాయిశెట్టి ఉపేందర్ ఎండి అమీర్,పెందోట కిషన్,వేల్పుల మహేష్, నాల్లం శ్రీనివాస్,బందు మహేందర్,కొండ్లె ఉమేష్, అశోక్,పల్లె దేవేందర్,సుమన్,అంకం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఇనుగుర్తి అధ్యక్షుడిగా కూటికంటి మధు గౌడ్

### -ప్రధాన కార్యదర్శిగా గండి అశోక్,కోశాధికారి గా వేముల శ్రీనివాస్

### -సంఘం లోని 100మంది సభ్యులతో ఏకగ్రీవ ఎన్నిక

### -అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్

**తొలి అక్షరం)ఇనుగుర్తి,జూన్9:**గౌడ కులస్తులందరిని ఐక్యంగా ఉంచుతూ,తమ అస్తిత్వాన్ని కాపాడుతూ ఆర్థిక అవసరాల కు గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఉపయోగపడుతుందని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం లో వద్దిరాజు నారాయణ పార్క్ లో సమావేశమైన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం 100 మంది సభ్యులు కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా కూటికంటి మధు గౌడ్,ఉపాధ్యక్షులు గా కందునూరి చిన్న శ్రీను, కందునూరి కార్తీక్,గండు అజయ్ ,గడ్డం శ్రీకాంత్, బండారి మధు ప్రధాన కార్యదర్శి గా గండి అశోక్,కోశాధికారి గా వేముల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శులు గా పాల సంపత్,కూటికంటి చిన్న మధు,గండి సతీష్,బుర్ర సందీప్,కూటికంటి కిరణ్ కార్య వర్గ సభ్యులుగా ఉమ్మగాని అశోక్,వేముల వీరేష్,కన్న రాజేందర్,కందునూరి కిరణ్, బండారి సదానందం,కందునూరి రవి,తాల్లపెల్లి సందీప్,గడ్డం సునీల్,వేముల రాకేష్,కందునూరి రాకేష్,గండు హరీష్,గౌరవ సలహాదారులుగా కన్న పెద్ద సాంబయ్య



రిటైర్డ్ టీచర్,కందునూరి నాగన్న డీఎస్పీ,కందునూరి వెంకన్న (ఎఎస్ఐ),కందునూరి వెంకన్న పోలీస్,దీకొండ ప్రభాకర్ టీచర్,మద్దెల వెంకన్న,ఉమ్మగాని సారయ్య,బుర్ర జంపయ్య ,గండు జగన్,ఉమ్మగాని మధు సూదన్,బండారి శ్రీనివాస్,గడ్డం కుమారస్వామి లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు కూటికంటి మధు మాట్లాడుతూ...మేజర్ గ్రామ పంచాయితీ,ఇనుగుర్తి మండల కేంద్రం తాటి వనం లో దాత ల సహకారం తో గౌడ్ ల కుల దైవం శ్రీ కంఠ మహేశ్వరుడు దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని, ఇనుగుర్తి మండల అన్ని గ్రామాల సహకారంతో తెలంగాణ తొలి బహుజన వీరుడు,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పనిచేసిన మహనీయుడు గౌడ్ ల ఆదర్శ ప్రాయుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు కు కృషి చేస్తామని తెలియజేశారు.

## ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు





### -అర్హులైన వారికే పెన్షన్

### -అక్రమ పద్ధతిలో పొందిన వాటిని రద్దు చేస్తాం

### -తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తొలి అక్షరం)తిరుమలాయపాలెం,జూన్9:**ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం,రమణ తండా,బీసరాజుపల్లి,వెదుళ్ళచెర్వు,పిండిప్రోలు, తెట్టలపాడు,కేశవాపురం,తిప్పారెడ్డి గూడెం,అజ్మీరా తండా,జల్లెపల్లి,జోగులపాడు,హైదర్ సాయిపేట, పడమటి తండా,పాతర్లపాడు,గోల్ తండా,చంద్రు తండా,ఇస్లావత్ తండా,మహ్మదాపురం,కుక్కల తండా, మేకల తండా,దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు.ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు.రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు.అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.

ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పోట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ మేకల సైదులు తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ పీవీ రామకృష్ణ మండల వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి ఎంపీఓ రాజేశ్వరి విద్యుత్ శాఖ డీఈ సిహెచ్ నాగేశ్వరరావు ఏఈ రవికుమార్ ఇరిగేషన్ ఇరిగేషన్ డి ఈ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకూరి శ్రీనివాస్ గుగ్గిళ్ళ అంబేద్కర్ మేకల సత్యనారాయణ ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ దొడ్డ గురవయ్య దూదిమెట్ల వెంకట్ రావూరి యాకయ్య తాతా బిక్షమయ్య మెట్టు రవి ఉన్నం రమేష్ వార వెంకటేశ్వర్లు బైరి మౌనిక కే మోహన్ రావు మహేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోడ చందు బి కోటి సిమ్లా నాయక్ నల్లబెల్లి లింగయ్య జడల నగేష్ రామ సహాయం వెంకట్ రెడ్డి డీలర్ మదర్ షేక్ కరీం కుర్నవల్లి మోహన్ రావు దాసరి భద్రయ్య షేక్ ఖాదర్ షేక్ డాన్ ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటెల రాజేందర్

### -ఈటెలను నియమించాలని అధిష్ఠానం నిర్ణయించింది

### -రేపు అధికారికంగా ప్రకటన వెలువడనుంది

**తొలి అక్షరం/మరిపెడ,జూన్9:**ఈటల రాజేందర్ తో ఫోన్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు...అధిష్టానం దూతగా అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస శర్మ ఈటెల రాజేందర్ తో చర్చలు జరిపారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బాగా పుంజుకుందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే ఊపును కొనసాగించాలని శర్మ సూచించారు.

తెలంగాణలో అధికారం లోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే బాధ్యత స్వీకరించాలని కోరినట్లు తెలిసింది.దీనికి ఈటెల రాజేందర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రేపు ఈటెల రాజేందర్ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నారు.రాష్ట్ర పార్టీ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో చర్చించనున్నారు.ఆ తర్వాత అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది ఈ సందర్భంగా



రాష్ట్ర ప్రజలు బిసి సంఘాలు ముదిరాజ్ సామాజిక వర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎడిటోరియల్

# పుస్తకాల బరువు కాదు_ మేధస్సు పెరగాలి!



రాష్ట్రంలో 50 రోజుల వేసవి సెలవుల తర్వాత స్కూళ్లు జూన్ 12న పున:ప్రారంభం కానున్నాయి. ఒకప్పుడు వేసవి సెలవులంటే%ౕ%పిల్లలకు ఎన్నో మధురమైన జ్ఞాపకాలుండేవి. అమ్మమ్మ, నానమ్మ ఊళ్లకు వెళ్లి%ౕ%ఆట పాటలతో సరదా సరదాగా గడిచిపోయేది. ఇప్పటి పిల్లలకు అలాంటి సరదాలు లేవు. 24 గంటల్లో నిద్రపోయే ఆ కాస్త సమయం తప్ప మిగతా సమయమంతా టీవీలు, మొబైల్ ఫోన్లు, ఐపాడ్‌లకు అతుక్కుపోతున్నారు. అద్భుతంగా గడపాల్సిన బాల్యం యాంత్రికంగా మారిపోయింది. పదవ తరగతి, ఇంటర్ చదివే పిల్లల పరిస్థితి చూస్తే జాలేస్తుంది. ఇల్లు, కోచింగ్ సెంటర్లు తప్ప మరో ధ్యాస వుండదు. విద్య కార్పొరేటీకరణ అయిన తర్వాత ఈ ధోరణులు బాగా పెరిగిపోయాయి. దీంతో వేసవి సెలవుల ఉద్దేశమే దెబ్బతింటోంది. ఇలా వుంటే పిల్లల్లో సాంఘిక జీవనం ఎలా పెంపొందుతుంది? మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం ఎలా పెరుగుతుంది? ఆటపాటలు, పత్రికలు, నీతికథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు చదివించడం, నృత్యం, చిత్రలేఖనం, సంగీతం, స్విమ్మింగ్ వంటి వాటిల్లో పిల్లల అభిరుచులను బట్టి ప్రోత్సహించడం తల్లిదండ్రులు లేదా సంరక్షకుల బాధ్యత.

'మనిషి జీవితానికి వెలుగునిచ్చి, మనోవికాసానికి తోడ్పాటునిచ్చేది విద్య మాత్రమే' అంటారు స్వామి వివేకానంద. నేడు ఇందుకు భిన్నంగా జరుగుతోంది. భుజాలు ఒంగిపోయేలా పుస్తకాల బ్యాగ్‌లతో కిక్కిరిసిన ఆటోలోనో, బస్సులోనో ప్రయాణం- ఇలా ఉరుకులు పరుగులతో జీవితం సాగిపోతోంది. పదేళ్లు కూడా నిండని పిల్లలు 8 నుంచి 10 కిలోలకు పైగా బరువున్న పుస్తకాల బ్యాగ్‌లు మోయాల్సి వస్తోంది. అమ్మకి ఇష్టమైన సబ్జెక్టు అనో, నాన్నకి నచ్చిన సబ్జెక్ట్ అనో తమకు ఇష్టమున్నా లేకున్నా బట్టీ పట్టాల్సిందే. ఒకటో తరగతి చదువుతున్న బుడ్డోడి స్కూల్ బ్యాగ్ బరువు 8 కిలోలు. ఉదయం, సాయంత్రం ఆ బాగ్ మోయడానికి వాళ్ల అమ్మ రావాల్సిందే. పదో తరగతి పిల్లల బ్యాగ్‌లైతే 10 నుంచి 12 కిలోలు. ఈ బరువులు మోయలేక చిన్నారి వెన్నెముకలు వంగిపోతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇవన్నీ ఒక ఎత్తయితే%ౕ% మోయలేని ఫీజుల భారంతో చిన్న జీవితాలు చితికిపోతున్నాయి. ఇంకా చిత్రం ఏంటంటే%ౕ%టెన్త్ చదువుతున్న కూతురు 'టీచర్ అవుతాను' అంటే-'మన హోదాకు టీచర్ కావడం ఏంటి?' అని ఎంపీసీలో చేర్పించారు. ఆ అమ్మాయి ఆ లెక్కలు చెయ్యలేక తల్లిదండ్రులకు చెప్పలేక కుమిలిపోయింది. దీనికి బాధ్యులెవరు? పిల్లలపై తమ అభీష్టాలను రుద్ది, వారిని తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురిచేయడం కన్నా వారికి నచ్చిన సబ్జెక్టునే తీసుకునేలా చూడటం మంచిది. 'తాము సాధించలేని లక్ష్యాలను సాధించే 'పనిముట్లు'గానో, తమ వారసత్వాన్ని కొనసాగించే 'సొత్తు'గానో తల్లిదండ్రులు భావిస్తున్నారా%ౕ% అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి' అంటారు పద్మశ్రీ ప్రొఫెసర్ శాంతాసిన్హా. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసే ప్రశ్న ఇది.ఖజీవితం ఒక సజీవ స్రవంతి. దాని ప్రవాహం సర్వదా ముందుకే. అది అంతకంతకూ విశాలమౌతుండాలి. అంతకంతకూ పరిణతి చెందాలి. కానీ, కార్పొరేట్ సంస్కృతి పుణ్యమా అని విద్యాసంస్థల్లో పేద, ధనిక అంతరాలు పెరిగిపోతున్నాయి. విద్యా, వైద్యం అందని ద్రాక్షలా మారింది. పేదలకు ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వాలు- కార్పొరేట్ సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నాయి. బాల పొంగు- పాల పొంగు అన్నారు. ఆ పొంగు వృధా పోకుండా దేశానికి జీవనాడి కావాలంటే%ౕ% విద్యా, వైద్య వ్యవస్థల్లో సమూల మార్పులు రావాలి. ఈ రెండు వ్యవస్థలు ప్రభుత్వాధీనంలో నడవాలి. పిల్లల భుజాలపై పుస్తకాల బరువును కాదు%ౕ% వారి మేధస్సును పెంచే విద్యావిధానం కావాలి. పిల్లలను వ్యక్తులుగాను, సంఘజీవులుగానూ తీర్చిదిద్దాలి. ప్రతి పాఠశాల మాతృమూర్తి ప్రేమతో పెరగాలి. కామన్ స్కూల్ సిస్టమ్ వుండాలి. సంస్కృతీ శిఖరాలను అధిరోహించాలి. సంశోధించవలసింది సముద్రమైనా వెనుదిరిగేదిలేదు%ౕ% అన్నట్లుగా భవిష్యత్తరాలను తీర్చిదిద్దాలి. ఈ బాధ్యత ప్రభుత్వాలతో పాటు తల్లిదండ్రులకూ వుంది.

# మూడో అవతారంలో మోడీ సర్కార్

%అత్యంత శక్తివంతుడైన మోడీ 3.0గా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని సాగిన ప్రచారం విఫలమై బలహీనపడిన మూడో అవతారంగా ఆదివారం అధికారం స్వీకరించడం ఆసక్తికర పరిణామం. దీనికి మరో విశేషణం కూడా జోడించవలసి వుంటుంది. మారిన పరిస్థితుల్లో ప్రధాని పదవిని అందుకోగల పోటీదార్లుగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారం చేపట్టబోతున్న చంద్రబాబు నాయుడుకు అవకాశం లభించిందన్న ప్రచారం కూడా వీగిపోయింది. నితీశ్‌కు మేమెప్పుడూ అలాంటి ప్రతిపాదన ఇచ్చింది లేదని 'ఇండియా' నాయకులు ప్రకటించేశారు. ఇక చంద్రబాబు విషయానికి వస్తే ఆయన అలాంటి ఆలోచనేదీ సూచనగానైనా చెప్పకపోగా నరేంద్ర మోడీ నాయకత్వ పటిమను, దార్శనికతను ఆకాశానికెత్తి పొగిడారు. ఇంకా చెప్పాలంటే నితీశ్ మోడీకి పాదాభివందనం చేయబోగా పక్కనున్నవారు వారించాల్సి వచ్చింది. బీహార్‌లో ఎన్నికల ప్రచారం సమయంలో ఇలాగే నితీశ్ పాదాభివందనానికి విఫలయత్నం చేశారు. నితీశ్ లాంటి సీనియర్ నాయకుడు పదవి కోసం మోడీ కాళ్లు పట్టుకోవాలనుకోవడం బీహార్ ప్రజలకు మింగుడు పడటం లేదని మృత్యుంజయ తివారి అనే సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారు. ఇక చంద్రబాబు విషయానికి వస్తే దార్శనిక నేత మోడీ నాయకత్వంలో తాము ఎన్‌డిఎగా పోటీ చేస్తున్నట్టు ఒకటికి రెండు సార్లు వారు సంయుక్త ప్రకటనలే చేశారు. మోడీని ఎన్నుకునే తరుణంలోనే చంద్రబాబు మాట్లాడుతూ గతంలో అనేకమంది నాయకులు దేశాన్ని పాలించినా మోడీ హయాంలోనే మన దేశం అంతర్జాతీయ ఖ్యాతినార్జించిందని ప్రశంసలతో ముంచెత్తారు. మోడీ, అమిత్ షా లతో సహా బిజెపి కేంద్ర నాయకులు వచ్చి ఉమ్మడి ప్రచారంలో పాల్గొన్న కారణంగానే ప్రజల్లో కేంద్రం మనతో వుందనే నమ్మకం కలిగిందని వ్యాఖ్యానించారు. ఇక జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మోడీ వుంటే భారతదేశం ఎవరి ముందూ తల వంచే పరిస్థితి రాదని ప్రత్యేకంగా కీర్తించారు. మొత్తంపైన బిజెపి మనుగడ కోసం మిత్రపక్షాలపై ఆధారపడుతుంది గనక తమ కోర్కెలపై ఒత్తిడి చేసే అవకాశం పెరుగుతుందని వ్యాఖ్యాతలు వేసిన అంచనాలు విఫలమై వారు మరింతగా మోడీ ఘనతనే ఆకాశానికి ఎత్తేందుకు సిద్ధమైనారు.ప్రభుత్వం ఏర్పడుతున్న ప్రారంభ ఘట్టంలోనే ఇలా వుంటే రేపు మోడీ కాస్త స్థిరపడ్డాక ఏం జరుగుతుందో ఊహించడం కష్టమేమీ కాదు. ఆ అసహనం, అహం మోడీ మాటల్లో తొంగి చూసింది. నిజానికి మోడీ నాయకుడుగా ఎన్నికైన సమయంలో వ్యవహరించిన తీరే ఆయన ఎలాంటి పాఠం నేర్చుకున్నారో తెలియజెప్పింది. రకరకాల వాక్య విన్యాసాలతో చప్పట్లు కొట్టించుకునే మోడీ ముందుగా రాజ్యాంగం దగ్గరకు వెళ్లి కళ్లకద్దుకున్నారు. తను, హోంమంత్రి అమిత్‌షా మాట్లాడిన తీరు వల్ల కొందరు నేతల వాచాలత వల్ల బిజెపి గెలుపు రాజ్యాంగానికి ముప్పు అని ప్రజలకు అర్థమైనందునే ఆమడ దూరంలో ఆపేశారని మోడీకి అర్థమైంది. అందుకే దాన్ని కాపాడతానని చెప్పడానికి ఈ ప్రహసనం తలపెట్టారన్నమాట. మాట్లాడితే ప్రతిదీ మార్చేయాలనీ తీసేయాలని చెప్పేవారు వున్న రాజ్యాంగాన్ని ఏదో గౌరవిస్తున్నట్టు చెప్పుకోవడం అందుకోసమే. అయితే ఇప్పుడు పదవీ స్వీకారం కోసం ఏం చెప్పినా రేపు వాస్తవంగా ఏం జరిగేది ప్రజలకు తెలుసు గనకే అలాంటి తీర్పునిచ్చారు. బిజెపి మొదట్లో చేసిన హడావుడితో పోలిస్తే ప్రస్తుత పరాధీనత తీవ్రమైన కుదుపు లాంటిదే. కానీ అదేదో చిన్న విషయమైనట్టు మోడీ తన ప్రసంగంలో ఎన్‌డిఎ తిరిగి వచ్చేసిందని గొప్పలు పోయారు. 30 ఏళ్లుగా ఎన్డీఎ అత్యంత విజయవంతమైన కూటమిగా పురోగమిస్తున్నదంటూ తన పదేళ్ల నిర్వాకాలను కప్పిపుచ్చే పాచిక వేశారు. ఎందుకంటే గత రెండు సార్లు పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వాలైనా బిజెపికి కూడా పెద్ద మాట లేకుండా కేవలం మోడీ ఏక వ్యక్తి ప్రాబల్యమే నడిచిన తీరు ఎవరు మర్చిపోతారు? వారు చాలా అపహాస్యం చేసిన 'ఇండియా' వేదిక వాస్తవ రూపం దాలుస్తుంటే ఉలిక్కిపడి అప్పుడే మళ్లీ ఫోటో సెషన్ లాంటి ఎన్డీఎ భేటీ నాటకం నడిపారు. అలాంటి మోడీ ఇప్పుడు ఫలితాల తర్వాత 'సర్వ పంథ్ సమ భావ్' అంటూ అన్ని పార్టీలనూ సమానంగా చూస్తామనే పాట ఎత్తుకున్నారు. వాస్తవానికి లౌకిక తత్వాన్ని 'సర్వ ధర్మ సమ భావ్' అంటూ అన్ని మతాలకు ప్రోత్సాహంగా మార్చింది పాలకులే. మెజారిటీ మత భావాలను సంతృప్తి పరుస్తూ మైనార్టీలను అభద్రత లోకి నెట్టింది ఈ పోకడలే. దాన్నే ఇప్పుడు భాగస్వామ్య పార్టీలకు అన్వయించి 'సర్వ పంథ్ సమ భావ్' అంటున్నారన్నమాట. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఏం చెప్పినా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ మాత్రం ఈ విషయంలో మరింత సూటిగా మాట్లాడారు. తాము ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామన్నారు. అదే సమయంలో మైనార్టీలకు సహాయపడటం తప్ప బుజ్జగింపు తమ వైఖరి కాదంటూ బిజెపి తరహా వాదన చేశారు. జాతీయ, ప్రాంతీయ ఆకాంక్షల మధ్య సమతుల్యత వుండాలని ఆయన అనడం ఎ.పి ప్రత్యేక సమస్యల పరోక్ష ప్రస్తావనేనని కొందరు వ్యాఖ్యానించారు గాని వాస్తవానికి ఇంతవరకూ చంద్రబాబు నుంచి తమకు ఎలాంటి షరతుల సమస్యలు ఎదురవలేదని బిజెపి వర్గాలు చెబుతూనే వున్నాయి. మంత్రి పదవుల విషయంలోనూ ఏడు పదవులు, స్పీకర్ స్థానం వంటి మాటలు గతంలో వినిపించగా ఇప్పుడు రెండు మూడు పదవులు, డిప్యూటీ స్పీకర్ అంటున్నారు. నితీశ్ కుమార్‌గానీ చంద్రబాబు నాయుడు గానీ ఏకంగా ప్రధాని పదవి చేపట్టే అవకాశాలున్నాయనే ఊహాగానాలు కూడా నడిచాయి. 1996లో యునైటెడ్ ఫ్రంట్ (యు.ఎఫ్) కాలంలో ఆయనను ఈ పదవి చేపట్టవలసిందిగా కోరిన ఉదాహరణ గుర్తు చేస్తున్నారు. వాస్తవం ఏమంటే ఆ సమయంలో సిపిఎం నాయకుడు హరికిషన్ సింగ్ సూర్జిత్ లౌకిక పార్టీల ఐక్యతలో కీలక భూమిక పోషించేవారు. చంద్రబాబును ప్రోత్సహించిందీ యు.ఎఫ్ కన్వీనర్‌గా చేసిందీ ప్రధానంగా సూర్జిత్ చొరవే. ఆ బాధ్యతలో వుంటూనే ఎన్డీఎ వైపు వెళ్లిన రాజకీయం చంద్రబాబుదే. చక్రం తిప్పడం అనే పొగడ్తల వెనక ఈ సత్యాన్ని చాలామంది తరచూ మర్చిపోతుంటారు. ప్రాంతీయ పార్టీ అయినా తమ నాయకుడు ఎన్టీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని కూడా తరచూ చెబుతుంటారు. వాస్తవం ఏమంటే ఎన్టీఆర్ లౌకిక పార్టీల కూటమిగా నేషనల్ ఫ్రంట్‌కు మాత్రమే చైర్మన్‌గా వున్నారు. ఆ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బిజెపి రథయాత్రతో కూల్చివేసిన తర్వాత ఎన్టీఆర్ ఎన్నడూ మళ్లీ ఆ పార్టీతో పొత్తు పెట్టుకోలేదు. 1994లో టిడిపి ఉమ్మడి రాష్ట్రంలో అసాధారణ విజయం సాధించినప్పుడు ఆయన కమ్యూనిస్టులతో మాత్రమే కలసి పోటీ చేశారు. వీటన్నిటి సారాంశం ఒక్కటే. బిజెపి మిత్రుల పట్ల పెద్ద విశ్వాసంగా వుండదు. గతంలో దానితో కలసి పని చేసిన పార్టీలన్నీ టిడిపితో సహా మోసపోయిన చరిత్రే దీనికి నిదర్శనం. అవసరార్థం కలయిక అంటే అర్థం చేసుకోవచ్చుగానీ దానివల్ల మోడీ స్వభావం మారిపోతుందని, వాళ్లు అడిగినవి చేసి ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేరుస్తారని నమ్మడం నిరాధారం.రాజ్యాంగాన్ని కళ్లకు అద్దుకోవడం వంటి నాటకీయ చర్యలను పక్కన పెడితే మోడీ ఈ సభలోనూ, రాష్ట్రపతిని కలిసి ఆహ్వానం అందుకున్న తర్వాత మాట్లాడిన తీరే ఆయనలో మార్పు లేదని చెబుతుంది. 'సర్వ పంథ్ సమ భావ్' అన్న ప్రధానమంత్రి 'ఇండియా' వేదికను విధ్వంసక శక్తిగా తిట్టిపోశారు. ఎన్డీఎ అఖండ విజయం అందుకుందని చెప్పుకుంటూ అనేక రాష్ట్రాలను పాలిస్తున్న 'ఇండియా' పార్టీలు ప్రజల మద్దతుతో గణనీయంగా బలం పెంచుకున్నాయనే సత్యాన్ని కాస్తకూడా ఆమోదించలేకపోవడం ఆయన అసహనాన్ని వెల్లడించింది. మరో వంక ఒడిషాలో విజయం ఘనమైనట్టు ఉత్తర ప్రదేశ్‌లో ఎదురుదెబ్బ లెక్కలోది కానట్టు చిత్రించి సంతోషించారు. అలాంటిది నాయకులను బలోపేతం చేస్తారని ఎవరైనా ఎలా నమ్మగలరు? కాంగ్రెస్ వంద స్థానాలకు చేరిన వాస్తవాన్ని కూడా హరాయించుకోలేని మోడీ ఆ పార్టీకి మూడు ఎన్నికల్లో కలిపినా తమకు ఈ ఒక్కసారి వచ్చినన్ని సీట్లు రాలేదని ఎద్దేవా చేయడం ప్రధానికి తగిన పనేనా? చంద్రబాబు, నితీశ్ కుమార్ రాష్ట్రాలకు సహాయంపై ప్రత్యేకంగా ప్రస్తావనలు చేసినా మోడీ మాత్రం ఆ ముచ్చటే పెట్టుకోకపోవడం యాదృచ్ఛికం కాదు. ఇక ముస్లింలు, దళితులలో సృష్టించిన సందేహాలను తొలగించడం అవసరమనీ ఆయన అనుకోలేదు. ఎందుకంటే వాటిని కొనసాగించాలన్నదే బిజెపి, ఆర్.ఎస్.ఎస్‌ల వ్యూహం. దేశానికి బాగా ఉపయోగపడే నిర్ణయాలు చేస్తాము. మరింత కఠినంగా వేగంగా పనిచేస్తాము%ౕ%అంటూ శ్లేష ప్రయోగించారు. ఈ ఎన్నికల ఫలితాలకు ముందే వచ్చే పదవీ కాలంలో చేయవలసిన పనులు చర్చించి ప్రచారంలో పెట్టిన మోడీ ఈ సభలోనూ తాము మరో పదేళ్లు పాలన చేస్తామన్నారు. అయిదేళ్లకు ఎన్నికైన సర్కారు పదేళ్ల గురించి చెప్పడమేంటి? అంటే ఇందులోని అతి తెలివిని గమనించాలి. పూర్తి మెజారిటీ లేని మోడీని ఎవరో ఒకరు ఎప్పుడైనా కూలదోయవచ్చునని కథనాలు వచ్చాయి గనక ఏకంగా తమ పాలనా కాలాన్ని రెట్టింపు చేసి చెప్పేస్తున్నారన్నమాట. ప్రచారక్ ప్రధానమంత్రి (పిపిఎం) మోడీకి బాగా అలవాటైన వాగాడంబరం ఇదే.

ప్రభుత్వ రంగంపైన లేదా ఉద్యోగ వర్గాల, రైతాంగ ఉద్యమాల కోర్కెలను నెరవేర్చే ప్రయత్నం చేస్తామని ఒక్క మాట కూడా అన్న దాఖలాలు లేవు. నిర్దిష్టంగా ఏ తరగతికి గానీ రాష్ట్రాలకు గానీ ఎలాంటి మాట ఇవ్వకుండా ఊకదంపుడుతో సరిపెట్టే వచోవిన్యాసం మోడీ స్వంతం. ఆయినా ఆయన వత్తాసుదార్లు మాత్రం దానికే పరవశించమని చెబుతుంటారు. ఈ ఎన్నికల తీర్పు ప్రధానంగా సమాఖ్య తత్వానికి, ఆర్థిక వనరుల బదలాయింపునకూ ప్రజలు ఇచ్చిన సందేశమని నిపుణులు అంటుంటే ప్రధాని ఆ మాటే చెవికెక్కించుకోలేదు. మరో వైపున నేను, బాబు, నితీశ్ అందరం సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్)కు ప్రతినిధులమని చెప్పుకున్నారు. ఎవరైనా సరే నిధులు లేకుండా ఎలా సుపరిపాలన చేయగలరు? ఎ.పి లాంటి విభజిత రాష్ట్రం అప్పుల నుంచి ఎలా బయిటకు రాగలదు? ఎ.పి తో సహా చాలా రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం గురించి వింటుంటాం గానీ మోడీజీ పాలిస్తున్న కేంద్రమే దాదాపు రెండు కోట్ల కోట్ల అప్పులో దిగబడిపోయిందనే నిజానికి సమాధానమేదీ? ఇలాంటి కఠిన ప్రశ్నలేవీ వేయకుండా విశ్వగురు, దార్శనికుడు అంటూ ఆయనను పొగిడి పరవశించడమేనా కర్తవ్యం? దీనంతటికీ పరాకాష్ట ప్రమాణ స్వీకారం సన్నివేశంలో చూడొచ్చు. ఏమైనా బిజెపి ఏకఛత్రాధిపత్యం, మోడీ ఏకపక్ష పాలనా ఘట్టం ముగిసింది కానీ కేంద్ర నిరంకుశత్వ మతతత్వ ప్రమాదం మిగిలే వుంది. రకరకాల అవకాశవాదాల మధ్య అననుకూలతల మధ్య లౌకిక శక్తులు దాన్ని అడ్డుకోవలసిన బాధ్యత మరింత పెరుగుతున్నది. కాగాపోగా మోడీ బలహీనపడిన కారణంగా కార్పొరేట్ ఒత్తిళ్లు, ఈ సర్కారు లొంగుబాట్లు ఇంకా పెరగొచ్చు కూడా. వాటన్నిటికీ మూల్యం చెల్లించవలసిన వారు ప్రజలే. మోడియా ప్రచారార్భాటాలకు లోబడిపోకుండా వాటి పట్ల అప్రమత్తత పెంచుకుందాం.

# మళ్లీ ఎజెండాలోకి ఆర్థిక న్యాయం




ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయని నమ్మిన వారిని 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. ప్రధాన ప్రసార ముద్రణా మాధ్యమాలు మోడీ రాయమన్నట్టల్లా తూచా తప్పకుండా రాశాయి మరి. చాలామంది పండితులు, ఎంతో ఆత్మవిశ్వాసంతో తాము ప్రకటించిన తప్పుడు భవిష్యవాణిని, వాస్తవ ఫలితాలతో లంకె చేసుకుని, సమర్థించుకునే పనిలో పడ్డారు. 'ఇండియా' వేదిక సామాజిక న్యాయంపై మరింత ఎక్కువ ధ్యాస పెట్టి, కుల జన గణన చేస్తానని అన్నందువలన, మిత్ర పక్షంలోకి అన్ని రకాల పార్టీలను కలుపుకున్నందువలన, సభ్యుల ఎన్నిక కులాధారంగా జరపడంలో మరింత నిక్కచ్చిగా వ్యవహరించినందువలన లాభపడిందనే సమర్థన అందులో ప్రధానమైనది.సామాజిక న్యాయం అమలు కాదన్న భయం, రాజ్యాంగం మనుగడపై భయాందోళనలు ఏర్పడడం వంటివి ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించిన మాట వాస్తవమే. రాష్ట్రాలలో స్థానిక సమస్యలు కూడా సముచిత పాత్ర పోషించి ఉంటాయి. కానీ, రాబోయే కాలంలో ఏ కూటమి అధికారాన్ని హస్తగతం చేసుకున్నా ఓటర్లిచ్చిన సందేశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి: ఆర్థిక సమస్యల ప్రాధాన్యత-నిరుద్యోగ సంక్షోభం, నిరంతరంగా కొన సాగుతున్న అత్యల్ప వేతనాలు, స్వయం ఉపాధి కల్పించు కుంటున్నా, ఆ ఆదాయాలతో జీవితాలు దుర్భరంగా కొనసాగుతుండడం. వీటికి తోడుగా నిరంతరంగా పెరుగుతున్న ధరలు-మోడీ ప్రభుత్వం వీటిని వేటినీ పట్టించుకున్న పాపాన పోలేదు. విధానపరమైన చర్యలు తీసుకునేటప్పుడు గాని, ఎన్నికల ప్రచారాలలో గాని ఇవేవీ పరిగణనలోకి తీసుకోలేదు.

అయినప్పటికీ, ఈ కూడు గూడు సమస్యలే దేశంలో అత్యధిక ప్రజల జీవిత నిర్ణయాత్మక సమస్యలుగా ఇప్పటికీ మిగిలి ఉన్నాయి.దీని ఫలితంగానే, వీటిని అందిస్తామని వాగ్దానం చేసిన ప్రతిపక్షం, ప్రధానంగా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో జరిగిన ఎన్నికలలో ముందంజ వేశాయి. మోడీ పాలన లాగా కాకుండా లేదా వారి అనుయాయుల ప్రచార వాగాడంబరపు ఉపన్యాసాలకు భిన్నంగా ప్రతిపక్షాలు నిరుద్యోగ, జీవనభృతి సమస్యలను, సామాజిక న్యాయంతో పాటుగా చర్చించాయి. ఓటర్లను ఈ వాగ్దానాలు ఆకట్టుకున్న మాట నిజం. కాంగ్రెస్ మేనిఫెస్టో యువకులకు, మహిళలకు, కార్మికులకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చింది. ఉదాహరణకు, ఇవన్నీ సాధించడానికి ఆర్థిక విధానాల్లో పెద్ద మార్పు తేవలసి ఉంటుంది. నిజం చెప్పాలంటే మౌలికమైన మార్పులు చేయాల్సి ఉంటుంది. అత్యున్నత నాయకుడు లేదా రాజ్యం, ప్రజలకు సేవలందించడం, అవసరాలకు తగిన వస్తువులను 'బహుమతులుగా' సమకూర్చడం సరిపోదు.ఈ వాగ్దానాలను అమలు చేయాలంటే విధానపరమైన మౌలిక మార్పులు చేయాల్సి ఉంటుంది. మొట్టమొదటిగా, పని హక్కును కల్పించాలి (అంటే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మరింత సౌలభ్యంగా మలచాలి. దానికి నిధుల కేటాయింపులు మరింత పెంచాలి. అంతేకాక, పట్టణాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలి.). ఇప్పటికీ ఆహార హక్కు కనీసం పది కోట్ల మంది పేదలకు కూడా అందుబాటులో లేదు. ఖరీదైన, ఉన్నత ప్రైవేటు విద్య కొందరికే అందుతున్నదిగాని ప్రజలకు విద్య హక్కుగా అందుబాటులో ఉండటం లేదు. విద్యాహక్కు సార్వజనీనం కాలేదు. సామాజిక భద్రతా హక్కు (అంటే ఏదైనా కారణంగా పనిచేయలేని వారికి, వృద్ధులకు, కనీస వేతనంలో సగం ఇవ్వడం) కల్పించాలి. ఆరోగ్య భద్రతా హక్కును కూడా ప్రజారోగ్యం ద్వారా సమకూర్చాల్సి ఉంటుంది.రెండో ప్రధానమైన అంశం, కోట్లాది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం. నిరాశా నిస్పృహలకు గురైన యువకుల ఆశలు నెరవేర్చడం. అదే ప్రధానమైన ఆర్థిక విధానపర లక్ష్యంగా ఉండాలి. ఈ లక్ష్యం సాధించాలంటే, ప్రభుత్వో ద్యోగాలు పెరగాలి. స్కీమ్ వర్కర్లతో సహా అన్ని ప్రభుత్వ సంస్థల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి. క్రమబద్ధీకరించాలి. దశాబ్దాల తరబడి ప్రభుత్వ విధానాల లోపం ఫలితంగా ఉక్కిరి బిక్కిరి అవుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ప్రాణం పోయాలి. వారందరికీ రుణ పరపతి కల్పించాలి. కొత్త యంత్రాలు కొనుగోలు చేసేందుకు వెసులుబాటు కల్పించాలి. శిక్షణ అవకాశాలు కల్పించాలి. వారి ఉత్పత్తుల అమ్మకాలకు వసతులు కల్పించాలి. ఇప్పటికీ వ్యవసాయం సంక్షోభంలోనే ఉంది. రైతుల న్యాయమైన డిమాండ్లను పార్లమెంటులో ప్రత్యేక సెషన్‌లో సమగ్రంగా చర్చించి పరిష్కరించాలి. దేశంలో పర్యావరణం మార్పులకు లోనవుతుండడంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి చర్చించాలి. అత్యధి.క ఉష్ణోగ్రతలు నమోదు కావడాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న 'కొత్త సంస్కరణల' గురించి గొప్పగా ప్రచారం జరిగింది. కానీ నిజానికి అదంతా "సంస్కరణలకు కొత్త అందాలు అద్దడం" మాత్రమే. అంతర్గతంగా పెద్ద మార్పులు చేసిందేమీ లేదు. దేశంలోని పేదరికాన్ని, అత్యంత హీనమైన మానవాభివృద్ధి సూచికలను దృష్టిలో పెట్టుకుంటే, కేంద్రంగాని, రాష్ట్రాలుగాని ఈ మాత్రం సంస్కరణలు అమలు చేయక తప్పని పరిస్థితి. కానీ మోడీ ప్రభుత్వం ఇవన్నీ తమ హయాంలో మాత్రమే అమలు చేస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంది. ప్రచారం చేసుకుంది. నిజానికి వాటిని పౌర హక్కులు నిర్వర్తించే పథకాలుగా చెప్పుకుని ఉండవలసింది. ఉదాహరణకు, ఉచిత రేషన్ అందించడం ద్వారా దేశంలోని 80 కోట్ల పేదలకు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత కల్పించడం. ఇంతకీ ఇదేంటంటే గత యు.పి.ఎ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ ఆహార భద్రత చట్టం కొనసాగింపే. ఈ పథకం కింద కిలో గోధుమలు 2 రూపాయలకి, కిలో బియ్యం 3 రూపాయలకి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించేవారు. ప్రభుత్వం వీటికి అత్యధిక సబ్సిడీ ఇచ్చేది. అందువలన ఇవేమీ కొత్త పథకాలు కావు. మనకిప్పుడు కావలసింది, ప్రజలకి అందించవలసిన హక్కులను "బహుమతులుగా" ఇచ్చే విధానానికి స్వస్తి పలకడం.ఈ ఎన్నికల తరువాత%ౕ%ప్రజాతంత్ర విధానానికి వ్యతిరేకంగా గత పదేళ్లుగా జరుగుతున్న అధికార కేంద్రీకరణ మారి మరింత నిజమైన సమాఖ్య స్వరూపం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా సేవలు అందించడంలో రాష్ట్రాలదే ప్రధాన పాత్ర. రాష్ట్రాలు ఈ సేవలను కేంద్రం జోక్యం, పక్షపాతం, నియంత్రణ లేకుండా అందించే పరిస్థితిలో వుండాలి

## త్వరపడండి.. ఈ నెలాఖరుకు ఆ పథకాలు క్లోజ్.. అధిక రాబడిని మిస్ చేసుకోవద్దు..



దేశంలోని మూడు ప్రధాన బ్యాంకుల్లో ఈ స్పెషల్ ఎఫ్డీల గడువు ముగిసిపోతోంది. ఆ బ్యాంకులు ఐడీబీఐ, ఇండియన్, పంజాబ్ అండ్ సింధ్. ఈ ప్రత్యేక ఎఫ్డీ ప్లాన్‌లు 8% వరకు వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఈ ప్రత్యేక ఎఫ్డీలను సబ్‌స్క్రయిబ్ చేసుకోవడానికి పెట్టుబడిదారులకు జూన్ 30 వరకు మాత్రమే సమయం ఉంది. ఈ కథనంలో ఈ మూడు ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్లాన్‌ల గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..బ్యాంకులు ఎప్పటికప్పుడు ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను ప్రారంభిస్తూనే ఉంటాయి. పాత వాటిలో డిమాండ్ ఉన్న వాటిని పొడిగిస్తూ.. డిమాండ్ అంతగా లేని లేక లక్ష్యాన్ని చేరుకొని పథకాలను నిలిపివేస్తూ ఉంటాయి. సాధారణంగా ఈ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల స్కీమ్లలో అధిక వడ్డీ రేట్లు, పరిమిత కాల ఆఫర్లతో సహా అనేక ప్రత్యేక ఫీచర్లు ఉంటాయి. ఇలాంటి ప్రత్యేక పథకాలు నిర్వహిస్తున్న దేశంలోని మూడు ప్రధాన బ్యాంకుల్లో ఈ స్పెషల్ ఎఫ్డీల గడువు ముగిసిపోతోంది. ఆ బ్యాంకులు ఐడీబీఐ, ఇండియన్, పంజాబ్ అండ్ సింధ్. ఈ ప్రత్యేక ఎఫ్డీ ప్లాన్‌లు 8% వరకు వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఈ ప్రత్యేక ఎఫ్డీలను సబ్‌స్క్రయిబ్ చేసుకోవడానికి పెట్టుబడిదారులకు జూన్ 30 వరకు మాత్రమే సమయం ఉంది. ఈ కథనంలో ఈ మూడు ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్లాన్‌ల గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

300 రోజులలో మెచ్యూర్ అయ్యే ఈ ప్రత్యేక ఎఫ్డీ పథకంపై ఐడీబీఐ బ్యాంక్ సాధారణ కస్టమర్‌లకు వార్షిక వడ్డీ రేటు 7.05% అందిస్తుంది. 300 రోజుల ఉత్సవ్ ఎఫ్డీలపై సీనియర్ సిటిజన్‌లకు సంవత్సరానికి 7.55% వడ్డీ రేటు లభిస్తుంది. 375 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్డీల కోసం ఐడీబీఐ బ్యాంక్ సాధారణ ఎఫ్డీ సబ్‌స్క్రైబర్‌లకు సంవత్సరానికి 7.1% రేటును అందిస్తోంది. 375 రోజుల కాలపరిమితి కలిగిన ఈ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై సీనియర్ సిటిజన్‌లు సంవత్సరానికి 7.6% వడ్డీ రేటును పొందుతారు. 444 రోజుల మెచ్యూరిటీతో కూడిన డిపాజిట్ సాధారణ కస్టమర్ కేటగిరీలో పెట్టుబడిదారులకు సంవత్సరానికి 7.2% రేటును పొందుతుంది. అదే పదవీకాలంలో సీనియర్ సిటిజన్లకు 7.7% లభిస్తుంది. ఈ ప్రత్యేక ఎఫ్డీ రేట్లను పొందడానికి గడువు 2024, జూన్ 30.ఇండియన్ బ్యాంక్ ప్రస్తుతం రెండు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తోంది. ఇండ్ సుప్రీం 300 డేస్, ఇండ్ సూపర్ 400 డేస్. 300 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ప్రత్యేక ఎఫ్డీపై బ్యాంక్ 7.05% వడ్డీ రేటును అందిస్తోంది. అదే పదవీకాల ఎఫ్డీలపై, సీనియర్ సిటిజన్‌లకు సంవత్సరానికి 7.55% వడ్డీ రేటు లభిస్తోంది. సూపర్ సీనియర్ సిటిజన్లకు బ్యాంక్ ఏటా 7.80% వడ్డీ రేటును అందిస్తోంది. 400 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7.25% వడ్డీ రేటును అందిస్తోంది. సీనియర్ సిటిజన్‌లకు 7.75%, సూపర్ సీనియర్ సిటిజన్‌లు 8% రేటు పొందుతారు. ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి జూన్ 30 చివరి తేదీ.ఈ బ్యాంకులో 222 రోజులు, 333 రోజులు, 444 రోజుల ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందిస్తోంది. 222 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్డీలపై బ్యాంక్ సంవత్సరానికి 7.05% వడ్డీని అందిస్తోంది. దీని 333 రోజుల ఎఫ్డీలు సంవత్సరానికి 7.10% రాబడిని పొందుతాయి. 444 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు సంవత్సరానికి 7.25% వడ్డీ రేటును పొందుతాయి. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ప్రత్యేక ఎఫ్డీ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి పెట్టుబడిదారులకు జూన్ 30 వరకు సమయం ఉంది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న రెండు ప్రసిద్ధ ప్రత్యేక ఎఫ్డీ పథకాలు అమృత్ కలాష్, ఎస్బీఐ వీకేర్ గడువు సెప్టెంబర్ 30. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్లాన్‌లలో పెట్టుబడి పెట్టడానికి బ్యాంక్ చివరి తేదీని పొడిగించింది.'400 రోజుల' (అమృత్ కలాష్) నిర్దిష్ట అవధి పథకంలో సాధారణ పౌరులకు 7.10% వడ్డీ రేటు, సీనియర్ సిటిజన్‌లకు 7.60% వడ్డీ రేటు అందిస్తారు. ఎస్బీఐ వెబ్‌సైట్ ప్రకారం, ఈ పథకం 2024 30 సెప్టెంబర్ వరకు చెల్లుబాటు అవుతుంది. ఎస్బీఐ వీకేర్ వడ్డీ రేటు సంవత్సరానికి 7.50%గా ఉంది.

# వ్యాపారం

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లు ఇవే.. ఏ బ్యాంకులో ఎక్కువంటే..



ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లు ఇవే.. ఏ బ్యాంకులో ఎక్కువంటే.. అన్ని బ్యాంకులు ఇటీవల తమ బ్యాంకుల్లో ఎఫ్ డీ రేట్లను సవరించాయి. కస్టమర్ బేస్ పరంగా దేశంలోని అతిపెద్ద రుణదాత ఎస్బీఐ గత నెలలో రేటును సవరించింది. ఎంపిక చేసిన పదవీకాలంపై సంవత్సరానికి అత్యధికంగా 7.5% వడ్డీ రేటును అందిస్తోంది. అదేవిధంగా ఎస్ బ్యాంక్ కూడా తన ఎఫ్డీ ఉత్పత్తులపై రేట్లను సవరించింది. ఎంపిక చేసిన పదవీకాలాలపై సంవత్సరానికి 8.5% వరకు వడ్డీ రేటును అందిస్తోంది.సురక్షిత పెట్టుబడి పథకాలైన ఫిక్స్ డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ప్రతి క్వార్టర్ కు మారుతూ ఉంటాయి. అది భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం మారుతూ ఉంటుంది. రెపో రేటు ఆధారంగా వడ్డీ రేట్లలో మార్పులు చోటుచేసుకుంటాయి. చిన్న బ్యాంకుల్లో ఒకలా.. పెద్ద బ్యాంకుల్లో మరోలా వడ్డీ రేట్లు ఉంటాయి. మనం ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలి అనుకున్నప్పుడు తప్పనిసరిగా ఏ బ్యాంకులో మంచి వడ్డీ రేటు వస్తుంది అనేది అంచనా వేసుకోవాలి. మార్కెట్లో పరిస్థితులను అవగతం చేసుకోవాలి.. రీసెర్చ్ చేయాలి. అప్పుడే మన పెట్టుబడికి అధిక రాబడి సాధ్యమవుతుంది. ఈ క్రమంలో దేశంలో ప్రధాన బ్యాంకుల్లో వడ్డీ రేట్లను ఒకసారి పరిశీలిస్తే.. అన్ని బ్యాంకులు ఇటీవల తమ బ్యాంకుల్లో ఎఫ్ డీ రేట్లను సవరించాయి. కస్టమర్ బేస్ పరంగా దేశంలోని అతిపెద్ద రుణదాత ఎస్బీఐ గత నెలలో రేటును సవరించింది. ఎంపిక చేసిన పదవీకాలంపై సంవత్సరానికి అత్యధికంగా 7.5% వడ్డీ రేటును అందిస్తోంది. అదేవిధంగా ఎస్ బ్యాంక్ కూడా తన ఎఫ్డీ ఉత్పత్తులపై రేట్లను సవరించింది. ఎంపిక చేసిన పదవీకాలాలపై సంవత్సరానికి 8.5% వరకు వడ్డీ రేటును అందిస్తోంది.ఎస్బీఐ 'సర్వోత్తమ్'తో సహా ఇతర ఎఫ్డీ వడ్డీ రేట్లను సవరించింది. దీని వడ్డీ రేట్లు ఇప్పుడు 10 సంవత్సరాల వరకు 3.5% నుంచి 7.9% వరకు ఉన్నాయి. కొత్త వడ్డీరేట్లు మే 15, 2024 నుంచి అమలవుతున్నాయి. సర్వోత్తమ్ (నాన్ కాలబుల్) దేశీయ రిటైల్ టర్మ్ డిపాజిట్ల కింద రూ. 1 కోటి కంటే ఎక్కువ, రూ. 2 కోట్ల కంటే తక్కువ, రుణదాత సాధారణ కస్టమర్‌లకు 2 సంవత్సరాల కాలవ్యవధిపై సంవత్సరానికి 7.40% ఎఫ్డీలను అందిస్తోంది. ఒక సంవత్సరం ఎఫ్డీలపై, ఎస్బీఐ సాధారణ చందాదారులకు 7.1% అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు 2 సంవత్సరాల కాలవ్యవధి ఎఫ్డీలపై సంవత్సరానికి 7.9% వడ్డీ రేటు, 1-సంవత్సరం ఎఫ్డీలపై 7.6% రేటును పొందుతారు. భారతదేశపు అతిపెద్ద రుణదాత హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 18 నుంచి 21 నెలల కాలవ్యవధికి సంవత్సరానికి 7.25% వడ్డీ రేటును అందిస్తోంది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై ఈ రేటు వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్ల కోసం, బ్యాంక్ ఎఫ్డీలపై 0.5% అదనపు వడ్డీ రేటును అందిస్తోంది. బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, సీనియర్ సిటిజన్ రేట్లు ఎన్ఆర్ఐలకు వర్తించవు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎఫ్‌డీ రేట్లను సవరించింది.ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం.. సాధారణ కస్టమర్‌లకు 1 సంవత్సరం నుంచి 389 రోజుల వ్యవధిలో 7.3% అత్యధిక వడ్డీ రేటును అందిస్తోంది. బ్యాంక్ అత్యల్ప ఎఫ్డీ రేటు 7 రోజుల నుంచి 14 రోజుల వ్యవధిలో 4.75% నుంచి ప్రారంభమవుతుంది. సుదీర్ఘ కాల వ్యవధి ఎఫ్డీలు (5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలు) సాధారణ కస్టమర్‌లకు సంవత్సరానికి 7% వడ్డీని పొందుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ సీనియర్ సిటిజన్ ఎఫ్డీ కస్టమర్లకు ప్రత్యేక రేట్లను అందిస్తోంది.

## బుమ్రా, అర్ష్‌దీప్‌ల ఊచకోత.. ఉత్కంఠ మ్యాచ్‌లో రోహిత్ సేనదే విజయం..



టీ-20 ప్రపంచకప్‌లో 120 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు పాకిస్థాన్‌ను భారత్ అనుమతించలేదు. చివరి ఓవర్‌లో 18 పరుగులు అవసరం కాగా, ఈ ఓవర్‌లో అర్ష్‌దీప్ 11 పరుగులు ఇచ్చాడు. పాకిస్థాన్‌పై భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.

టీ-20 ప్రపంచకప్‌లో 120 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు పాకిస్థాన్‌కు టీమిండియా ఎటువంటి ఛాన్స్ ఇవ్వలేదు. పాక్ జట్టు 7 వికెట్లకు 113 పరుగులు మాత్రమే చేయగలిగింది. టీ-20 ఇంటర్నేషనల్‌లో భారత్ డిఫెండ్ చేసిన అతి తక్కువ స్కోరు ఇదే కావడం విశేషం.

చివరి ఓవర్లో పాకిస్థాన్ విజయానికి 18 పరుగులు అవసరం కాగా, ఈ ఓవర్లో అర్ష్‌దీప్ 11 పరుగులు ఇచ్చాడు. దీంతో పాకిస్థాన్‌పై భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.

జస్ప్రీత్ బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పాకిస్థాన్‌కు 2 ఓవర్లలో 21 పరుగులు అవసరం కాగా, 19వ ఓవర్‌ను తీసుకొచ్చారు. 3 పరుగులు మాత్రమే ఇచ్చి ఇఫ్తికార్ వికెట్ కూడా తీశాడు.

టాస్ గెలిచిన పాకిస్థాన్ భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దీంతో టీమిండియా 119 పరుగులకు ఆలౌటైంది. టీ20 ఇంటర్నేషనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ తొలిసారి ఆలౌట్ అయింది.

స్వల్ప స్కోరును ఛేదించే క్రమంలో పాకిస్థాన్ విజయం దిశగా సాగుతుంది. అయితే, బుమ్రా 15వ ఓవర్ తొలి బంతికి రిజ్వాన్‌ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత జట్టుపై ఒత్తిడి పెరిగింది. చివరకు లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.


ఇరు జట్లు:

భారత్ (ప్లేయింగ్ : రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్.

పాకిస్థాన్ (ప్లేయింగ్: మహ్మద్ రిజ్వాన్(కీపర్), బాబర్ ఆజం(కెప్టెన్), ఉస్మాన్ ఖాన్, ఫఖర్ జమాన్, షాదాబ్ ఖాన్, ఇఫ్తికర్ అహ్మద్, ఇమాద్ వసీం, షాహీన్ అఫ్రిది, హారీస్ రవూఫ్, నసీమ్ షా, మహ్మద్ అమీర్.

# క్రీడలు

## పవిత్ర హజ్ యాత్రకు బయల్దేరిన సానియా మీర్జా





**%కొన్నాళ్ల కిందట పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్ ను పెళ్లాడిన సానియా**

**సానియా, షోయబ్ లకు ఓ కుమారుడు**

**కొంతకాలం నుంచి విడిగా ఉంటున్న సానియా**

**హజ్ నుంచి మెరుగైన వ్యక్తిగా తిరిగొస్తానని వెల్లడి**

భారత టెన్నిస్ రారాణి సానియా మీర్జా వైవాహిక జీవితం విచ్ఛిన్నం కావడం తెలిసిందే. కొన్నేళ్ల కిందట పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ ను పెళ్లాడిన సానియా... కొంతకాలంగా భర్త నుంచి వేరుగా ఉంటోంది. ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో ఓ చానల్ కు కామెంటేటర్ గా వ్యవహరించిన సానియా... తాజాగా కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర హజ్ యాత్రకు బయల్దేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తెలియజేశారు. హజ్ యాత్రకు వెళ్లే దివ్యమైన అవకాశాన్ని ఆ భగవంతుడు తనకు అందించాడని సానియా వెల్లడించారు. తన జీవిత పరివర్తన అనుభూతికి సిద్ధమవుతున్నానని, ఆధ్యాత్మిక భావనలతో తన హృదయం నిండిపోయిందని తెలిపారు. అందుకు కృతజ్ఞురాలినని పేర్కొన్నారు. తాను ఏవైనా తప్పిదాలకు, పొరపాట్లకు పాల్పడి ఉంటే మనస్ఫూర్తిగా క్షమించాలని కోరుతున్నట్టు సానియా వివరించారు. అల్లా నా ప్రార్థనలను ఆలకిస్తాడని నమ్ముతున్నానని, నన్ను సన్మార్గంలో తీసుకెళతాడన్న నమ్మకంతో ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

జీవితకాలంలో ఎంతో పవిత్రమైనదిగా భావించే హజ్ యాత్రకు వెళుతున్న సందర్భంగా నా గురించి ప్రార్థించండి అని కోరారు. హజ్ నుంచి స్వచ్ఛమైన హృదయంతో, బలమైన విశ్వాసంతో ఓ మంచి వ్యక్తిగా తిరిగివస్తానని సానియా వివరించారు.